సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

జాప్యమేల!

'అన్నమయ్య' పునరుద్ధరణకు నిరీక్షణ

రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన

20 రోజులుగా పరిశీలనే!

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

అన్నమయ్య రిజర్వాయర్ పునరుద్ధరణకు జాప్యం తప్పడం లేదు. గత నెల 17న రివర్స్‌టెండర్ నిర్వహణకు జిల్లా నీటి పారుదల శాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలిపింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు 20 రోజులకుపైగా పరిశీలన చేస్తున్నామనే పేరుతో కాలయాపన చేయడంలోని మతలబేమిటో తెలి యడం లేదు. 2021 నవంబర్ 19, 20 తేదీల్లో జవాద్ తుఫాన్ ధాటికి అన్నమయ్య మట్టికట్ట పూర్తిగా తెగడంతో నామరూపాలు లేకుండా పోయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి నేటి వరకు అన్నమయ్య పునద్ధరణకు సంబంధించిన సాంకేతిక అంశాల నివేదికను ఇరిగేషన్ విజయవాడకు చెందిన హైడ్రాలజీ, డిజైనింగ్, గేట్ల పెంపు, నీటి విడుదల సామర్థ్య పెంపు వంటి ఇతర విభాగాలకు సంబంధించిన ఇంజినీరింగ్ నిపుణులు పలుమార్లు పరిశీలించిన సంగతి తెలిసిందే. వీరితోపాటు అనేక వడపోతల ఓ ప్రయివేటు ఏజెన్సీ సహా యంతో ప్రతిపాదనలు తయారు చేయించారు. 100 ఏళ్లలో ఏటా బహుదాకి వచ్చే వరద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకుని కాంక్రీట్ డ్యామ్‌ను నిర్ణయించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభు త్వం గత ఏడాది డిసెంబర్ మూడవ తేదీన జీవోను జారీ చేసిన సంగతి తెలిసిందే. జిల్లా ఇంజినీరింగ్ యంత్రాంగం గత డిసెంబర్ మూడవ వారంలో టెండర్లు పిలిచింది. ఇందులో రాఘవ, రాజరాజేశ్వరి కాంట్రాక్టు సంస్థలు టెండర్లలో పాల్గొనడం తెలిసిందే. ఈ ఏడాది జనవరి 17న రివర్స్ టెండర్లను నిర్వహించనున్నట్లు పేర్కొనడం తెలిసిందే. కానీ జనవరి 17 నుంచి నేటి వరకు రివర్స్ టెండరింగ్ దశను దాటలేదు. రివర్స్ టెండరింగ్ ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం సిఒటి విభాగానికి పంపించాల్సి ఉన్నట్లు సమా చారం. సిఒటి ఆమోదం అనంతరం ఎంపికైన సంస్థతో అగ్రిమెంట్ కుదుర్చుకుని పనుల్ని గ్రౌండింగ్ చేయనున్నట్లు తెలుస్తోంది. అన్న మయ్య ప్రాజెక్టు పునరుద్ధరణ పరిశీలనకు ఏడాదికిపైగా సమయం తీసుకుంది. టెండర్ల నిర్వహణకు నెలల తరబడి సమయం తీసుకుంటే నిర్మాణానికి ఎంత సమయం తీసు కుంటుందో సూపరింటెండెంట్, చీఫ్ ఇంజినీరింగ్ అధికారులకే తెలియాల్సి ఉంది. ఏదే మైనా ప్రాజెక్టు నిర్వహణలో అధికారుల వైప ల్యం, ప్రకృతి ప్రతాపం చూపించిన సంగతి తెలి ిసిందే. ప్రాజెక్టు పునరుద్ధరణలోనూ జిల్లా, రాష్ట్ర ఉన్నతాధికారుల పరిశీలన చేస్తున్నామనే పేరుతో కాలయాపనతో ప్రాజెక్టు పునరుద్ధరణ ప్రక్రియ అప హాస్యం పాలవు తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికైనా జిల్లా నీటి పారు దల శాఖ అధికారులు పరిశీలన చేస్తున్నామనే పేరుతో నెలల తరబడి కాలయాపన చేయ కుండా, పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

భూసేకరణ వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన మంగంపేట బైరటీస్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన మంగంపేట బైరటీస్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ వేగవంతం పురోగతి పై ఎపిఎండిసి, రాజంపేట సబ్ కలెక్టర్, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగంపేట బైరటీస్ ప్రాజెక్టుకు సంబంధించి ఆర్అండ్ఆర్‌కు ఎన్ని కోట్లు ఖర్చు చేశారు, ఇప్పటి వరకు నష్ట పరిహారం ఎంత ఇచ్చారు, ఎంత అవార్డు పాస్ చేశారు. ఇంకా ఎంత అవార్డు చేయాల్సి ఉంది వంటి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆర్అండ్ఆర్ ప్రప్రోజెల్ త్వరగా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు నష్టపరిహారం ఇచ్చేందుకు నిధులను జమ చేయాలని ఎపిఎండిసి అధికారులకు సూచించారు. స్ట్రక్చర్‌లు ఉంటే వాటిని ఎన్యూమరేషన్ చేయలని తహశీల్దార్లను ఆదేశించారు. అక్కడ ఏమి ఉందో గూగుల్ మ్యాప్‌లో పెట్టి పంపించాలన్నారు. ఆర్అండ్ఆర్ క్లెయిమ్స్ త్వరగా క్లియర్ చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. భూసేకరణకు సంబంధించి వారంలోగా నిధులు జమ చేయాలని పేర్కొన్నారు. సమీక్షలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా, రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఎపిఎండిసి అధికారులు, ఓబులవారిపల్లి తహశీల్దార్ పీరుమున్నీ, పాల్గొన్నారు.

వైద్య కళాశాలకు కేటాయించిన స్థలాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

రమాబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

త్యాగానికి నిలువెత్తు రూపం రమాబాయి

ప్రజాశక్తి-పీలేరు

త్యాగానికి నిలువెత్తు రూపం రమాబాయి అంబేద్కర్ అని ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. మంగళవారం పీలేరులోని మాల మహానాడు కార్యాలయంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ 125వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కార్యవర్గ సభ్యులు ముల్లంగి కృష్ణయ్య రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాట్లాడుతూ తన బిడ్డల ప్రాణాలను మాకోసం ధారపోసిన ప్రపంచ మేధావి, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను మాకు అందించి, మమ్మల్ని ఆత్మగౌరవంతో జీవించేలా చేసిన మాత రమాబాయి త్యాగం వెలకట్టలేనిదని అంబేద్కర్ విజయాల వెనుక రమా బాయి కృషి మరువలేనిదని చెప్పారు. ఆకాశమంత మీ త్యాగం మహిళలకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుబాష్, భారతీయ అంబేద్కర్ సేన పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రబల్లి మల్లికార్జున, మాలమహానాడు మండల కోశాధికారి మద్దెల బాలగంగాధర్, మండల కార్యవర్గ సభ్యులు జి.రాజేంద్రబాబు, మద్దెల జనార్ధన్, అరిపెంట ఆనంద్, జి.విజయ్ కుమార్, పాల్గొన్నారు.

10న కృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మండలంలోని బసినికొండ గ్రామ పంచాయతీ బైపాస్రోడ్ వై జంక్షన్లో శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్టకు ఈ నెల 10న భూమిపూజ నిర్వహిస్తున్నట్లు మదనపల్లె బలిజ జెఎసి నాయకులు తెలిపారు. మంగళవారం శ్రీరామ తులసీకల్యాణ మండపంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషా సహకారంతో బలిజల ఆరాధ్యదైవం శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భూమిపూజ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా బలిజ కులస్థులు పెద్దసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మదనపల్లె బలిజ జెఎసి అధ్యక్షులు వైఎస్.మునిరత్నం, ఆర్‌బికె చైర్మన్ కత్తిరాజు, అండేశివ, శ్రీనివాసులు, కృష్ణమూర్తి, ప్రసాద్, రామచంద్ర, హరి, మంజునాథ్, రామమూర్తి పాల్గొన్నారు.

'ముఖ ఆధారిత హాజరు నుంచి మినహాయించాలి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ముఖ ఆధారిత హాజరు నుంచి మున్సిపల్ కార్మికులను మినహాయించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్మికులతో కలిసి కమిషనర్ ఎం.జనార్ధన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులలో అనేక మంది నిరక్షరాస్యులు ఉన్నారని తెలిపారు. యాప్ వినియోగం వారికి తెలియదన్నారు. నూతన హాజరు విధానంతో కార్మికులలో ఆందోళన నెలకొన్నదని, కార్మికులకు ఈ విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు కె.ప్రసాద్, తిరుపాలు, కొండయ్య, సునీత పాల్గొన్నారు.

పవన్‌ను తిట్టడం కోసమే మంత్రులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మంత్రులు రోజా, అమర్నాథ్, అంబటి రాంబాబులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ని తిట్టడమే తమ శాఖగా భావించి తమ తమ శాఖలను విస్మరిస్తున్నారని జనసేన పార్టీ రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ మెంబర్ డాక్టర్ మై ఫోర్స్ మహేష్ అన్నారు. మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో మంత్రులు, ఎమ్మెల్యేలు అంటే ప్రజలకు అపారమైన గౌరవం ఉండేదన్నారు. వైసిపి పాలన మొదలైనప్పటి నుండి వారు మాట్లాడే భాష చూస్తుంటే ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. నీటి పారుదల శాఖ మంత్రి రాంబాబు తన శాఖపై కొద్దిగా సమయాన్ని కేటాయించి పవన్ అడిగే శాఖా పరమైన సందేహాలను తీర్చగలగాలని కోరుతున్నామన్నారు. ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ దావోస్ వెళ్లి పరిశ్రమలు తీసుకు రమ్మంటే ఇక్కడ తోపుడు బండ్లను ప్రారంభి స్తున్నారన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు రమణారెడ్డి, అయ్యాజ్, నాగేంద్ర, సోను, హర్ష, ధరణి, మహిళా నాయకురాళ్లు మల్లికా, శోభ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన నాయకులు

వైసిపి నేతల్లో ఓటమి భయం : ఆర్ఆర్

ప్రజాశక్తి - రాయచోటి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి

నారా లోకేష్ పాదయాత్రకు రోజు రోజుకూ పెరుగుతున్న ప్రజాదరణతో వైసిపి నేతల్లో ఓటమి భయం పట్టుకుందని మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి నాయకులు పోలీసులను చెప్పు చేతల్లో పెట్టుకుని లోకేష్ పాదయాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. చిత్తూరు జిల్లాలోని బంగారు పాలెంలో పాదయాత్ర జరగకూడదనే ఉద్దేశంతో విద్యుత్తు సరఫరాను నిలిపి వేసి బహిరంగ సభను అడ్డుకున్నారని వాపోయారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రచార రథం ఎక్కి ప్రచారం చేయలేదా, ఆయనే మైనా చెట్లెక్కి ప్రచారం చేశారా అని ప్రశ్నించారు. లోకేష్ బాబు పాదయాత్రకు మైకు వద్దన్నారు. జగన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా జరిగిన బహిరంగ సభల్లో మైక్ వాడలేదా అని పేర్కొన్నారు. .గతంలో జగన్ పాదయాత్రకు నారా చంద్రబాబు నాయుడు అన్ని రకాల అనుమతులు ఇచ్చి సహకరించారన్నారు. చంద్రబాబు నాయుడు వైసిపి ప్రభుత్వం లాగా వ్యవహరించి ఉంటే జగన్‌రెడ్డి ఇంట్లో నుండి ఒక్క అడుగు కూడా బయట పెట్టేవాడు కాదని తెలిపారు. దేశంలో ఎంతోమంది పాదయాత్ర చేశారని ఏ ప్రభుత్వమూ ఇంత దారుణంగా ప్రవర్తించలేదన్నారు. యువగళం పేరుతో నారా లోకేష్ బాబు చేపట్టిన 4000 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తయ్యే లోపు ఒక్కొక్కరుగా ఈ రాష్ట్రం విడిచి పారిపోయే పరిస్థితులు వైసిపి నాయకుల్లో కనపడుతున్నాయన్నారు. వైసిపి నాయకులకు లోకేష్ పోబియా పట్టుకుందన్నారు. జగన్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువగలం అండతో ప్రజల దీవెనలతో లోకేష్ పాదయాత్ర విజయవంతం అవుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష, సంబేపల్లి మండల టిడిపి అధ్యక్షులు చిన్న రెడ్డయ్య యాదవ్, రాయచోటి మండల టిడిపి అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, గాలివీడు క్లస్టర్ ఇన్‌చార్జి సత్యారెడ్డి, రాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు సుబ్బయ్య నాయుడు, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బడుగు వాసుదేవుడు, నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రచార కార్యదర్శి మహబూబ్ అలీఖాన్ పాల్గొన్నారు.

విద్యార్థుల కోసం ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి - రాయచోటి

ఇంటర్ విద్యార్థులు ఆధార్ కార్డుల్లో బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని గ్రామ, వార్డు సచివాలయ జిల్లా అధికారి మనోహర్ రాజు తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడతూ ఈనెల 7 నుంచి 10 వరకు జిల్లా వ్యాప్తంగా 132 జూనియర్ కళాశాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నామని చెప్పారు. కనీసం పదేళ్ల వ్యవధిలో ఒక్కసారైనా ఆధార్ కార్డులో బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని యూఐడిఎఐ నిబంధన తీసుకొచ్చిన విషయం తెలిసిందే అన్నారు. జిల్లాలో పదేళ్ల వ్యవధిలో ఒక్కసారి కూడా తమ ఆధార్ కార్డులో బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేసుకోనివారు దాదాపు 24,667 మంది ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో ప్రతినెలా ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే అన్నారు. ఏడేళ్ల నుంచి 17 సంవత్సరాల వయస్సు వారికి ప్రభుత్వం పూర్తి ఉచితంగా బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తోందని చెప్పారు. అన్నారు. ఇప్పటివరకు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ 15 ఏళ్లలోపు వయస్సు కలిగిన విద్యార్థుల కోసం పాఠశాలల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించిందని చెప్పారు. సచివాలయాల్లో నిర్వహించే ప్రత్యేక ఆధార్ క్యాంపుల్లో ఆధార్ కార్డులో బయోమెట్రిక్ అప్‌డేట్ సేవలను ఉచితంగా అందజేయడంతో పాటు నిర్ణీత రుసుంతో అదనంగా మరో 10 రకాల ఆధార్ సేవలను పొందే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. బయోమెట్రిక్ ఫొటో, ఐరిస్, ఫింగర్ ప్రింట్) అప్‌డేట్, పేరు మార్పు, పుట్టిన తేదీ వివరాల మార్పు, జెండర్, చిరునామా మార్పు సేవలతో పాటు కొత్తగా ఆధార్ వివరాల నమోదు, ఆధార్ కార్డు డౌన్‌లోడ్ సేవలను కూడా ఆ క్యాంపుల్లో పొందవచ్చు అన్నారు. విద్యార్థులు ప్రత్యేక ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉచిత మధుమేహ పరీక్షలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

లయన్స్ క్లబ్ అభయ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ క్యాంపును మంగళవారం స్థానిక మల్లికార్జున సర్కిల్, ఎన్‌జిఒ హోం ఎదురుగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జయదేవ్‌రెడ్డి, సెక్రటరీ సుబ్బారెడ్డి, కోశాధికారి కరుణాకర్‌రెడ్డి, సేవా చైర్మన్ గిరిజ సాయి శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ క్యాంపులో భాగంగా ప్రజలకు ఉచితంగా మధుమేహ పరీక్షలు నిర్వహించి పలు సూచనలు, సలహాలు ఇచ్చామని పేర్కొన్నారు. ప్రతినెలా మొదటి మంగళవారం క్యాంపు నిర్వహించడంతో పాటు డయాబెటిక్‌కు దూరంగా ఉండటానికి ప్రజలకు అవగాహనా కల్పించడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. అవగాహన లేకపోవడంతో చాలా మంది ప్రజలు మధుమేహం బారిన పడుతున్నారన్నారు. సరైన పద్ధతులు పాటిస్తే మధుమేహాన్ని దూరం చేయవచ్చునన్నారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు రాజ్‌భవన్ రాజా, సుబ్రహ్మణ్యం నాయుడు, మహేంద్ర, ప్రజలు పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు స్కౌట్స్ అండ్ గైడ్స్ : గిరీష

ప్రజాశక్తి -రాయచోటి

విద్యార్థి సమాజంలో క్రమశిక్షణ, సరైన లక్షణాలను పెంపొందించడంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాయిని కలెక్టర్ గిరీష్ పిఎస్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీకర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. చిన్న వయస్సులోనే అంకితభావం, సేవ , క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు నేర్పించడం, వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. స్కౌట్ క్రమశిక్షణకు మారు పేరని, విద్యార్థి దశలో ప్రతి విద్యార్థి స్కౌట్‌లో చేర్పించాలన్నారు. రిపబ్లిక్ డే పేరేడ్ లో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ప్రదర్శించిన కవాతు పలువురిని ఆకర్షించిందని గుర్తు చేశారు.

రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

రాయచోటి: ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కర్ణాటక పిసిసి సభ్యులు ప్రేమ అన్నారు. మంగళవారం ఆమె రాయచోటి పట్టణంలోని దక్షిణ కాశీగా పిలవబడే భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మార్కెట్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాయచోటి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి షేక్ అల్లాబకష్‌తో కలిసి ఆమె మాట్లాడుతూ దేశంలో బిజెపి పాలనలో నిత్యావసర వస్తువులు, గ్యాస్,పెట్రోల్, డీజిల్ లాంటి అన్ని రకాల వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. పెరిగిన ధరలతో, బిజెపి ప్రజా, రైతు వ్యతిరేక పాలనతో దేశవ్యాప్తంగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. దేశంతో పాటు రాష్ట్రాలు అభివృద్ధి సాధించాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు సూత్రాలను అమలు చేయడంతో పాటు దేశం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. మైనార్టీలు అభివృద్ధి చెందారంటే ఒక్క కాంగ్రెస్ పార్టీ పరిపాలన కాలంలోనేనన్నారు. కార్యక్రమంలో ఎపిసిసి డెలిగేట్ మహమ్మద్ గౌస్, కర్ణాటక కాంగ్రెస్ పార్టీ సభ్యులు సుభాష్, ఎపిసిసి సభ్యులు ఖాదర్ బాషా, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు చెన్నకృష్ణ, సీనియర్ నాయకులు షాజహాన్ పాల్గొన్నారు.

వైద్య కళాశాల పనులు త్వరగా ప్రారంభించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఎంతో ప్రతిష్టాత్మకంగా మదనపల్లి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని ప్రజల కోరిక మేరకు ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన వైద్య కళాశాల పనులు త్వరగా ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పట్టణ కార్యదర్శి డి.ప్రభాకర్‌రెడ్డి నాయకులు ఎన్.చంద్రతో కలిసి వైద్య కళాశాల నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో పరిశీలించి అధికారులను కలిసి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ వైద్య కళాశాలకు సంబంధించి ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు ఆచరణకు పొంతన లేదన్నారు. 2024 జూన్‌కు వైద్య కళాశాల తరగతులు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నా, పునాది రాయి కూడా వేయలేకపోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. నాబార్డ్ నుండి అనుమతి, ప్రభుత్వ అనుమతులు, టెండర్ల పూర్తయినా పనులు దక్కించుకున్న మేఘా ఇంజినీరింగ్ సంస్థ పనులు ప్రారంభించకపోవడం నిర్లక్ష్యం తప్ప మరొకటి కాదన్నారు. తగినన్ని యంత్రాలను, సిబ్బందిని నియమించి త్వరితగతిన పనులు ప్రారంభించాల్సి ఉన్న కాంట్రాక్ట్ సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారులు, ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకొని మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మదనపల్లి, తంబళ్ళపల్లి, పీలేరు నియోజకవర్గాలే కాకుండా కర్ణాటక ప్రాంతాల నుంచి కూడా మదనపల్లికు వైద్య సేవలు కోసం వస్తున్నటువంటి ప్రజలకి వైద్య సేవలు అందుబాటులోకి రావడం కోసం మెడికల్ కాలేజీ ఎంతో ఉపయోగపడుతుందని, ఇంత ప్రాముఖ్యత ఉన్న మెడికల్ కాలేజీ పనులు ప్రారంభం కావడానికి ప్రభుత్వ పెద్దలు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రజా సంఘాలను, ప్రజలను కూడగట్టి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ గిరీష

10న మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలోని మదనపల్లె ప్రభుత్వ బీటీ కళాశాల ఆవరణంలో ఈ నెల 10వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహించనున్నామని కలెక్టర్ గిరీష తెలిపారు. మంగళవారం తన ఛాంబర్‌లో మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 10 గంటలకు మదనపల్లె ప్రభుత్వ బీటీ కళాశాల ఆవరణంలో జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ వారు మెగా జాబ్ మేళా నిర్వహిస్తారని పేర్కొన్నారు. జాబ్ మేళాకు రాష్ట్రంలోని వివిధ బహుళ జాతీయ కంపెనీలకు చెందిన దాదాపు 50 నుంచి 60 మంది ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఇప్పటివరకు మహిళా సంఘాలు, గ్రామ వార్డు సచివాలయాల ద్వారా 8 వేల మంది అభ్యర్థులను రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాకు హాజరై ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాకు దాదాపు పదివేల మంది పైచిలుకు నిరుద్యోగ యువత హాజరయ్యే విధంగా ఏర్పాట్లు చేశామని చెప్పారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరికృష్ణ, సీడాప్ మేనేజర్ వేణుమాధవ్ పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో 'చైతన్య' విద్యార్థికి మూడో ర్యాంక్

ప్రజాశక్తి- రాయచోటి



విద్యార్థికి మెమోంటో అందజేస్తున్న పాఠశాల యాజమాన్యం

స్థానిక ఎన్‌జిఒ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాల ప్రధానశాఖలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం. వెంకటవత్సల్ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన టాలెంట్ సెర్చ్ పరీక్షలో మూడో ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కడప డివిజన్ ఎజిఎం డి.రమణయ్య ప్రాంతీయ సంచాలకులు పి.మహబూబ్ బాష విద్యార్థిని ప్రశంసించారు. ఈనెల 5న నెల్లూరులోని రైన్ బోస్కూల్‌లో విగ్యాన్ మంథన్ వారు, టాలెంట్ సెర్చ్ ఫర్ న్యూ ఇండియా యూజింగ్ డిజిటల్ డివైజెస్ లెవెల్ -2 పరీక్ష ను నిర్వహించారని చెప్పారు. అందులో 3వ స్థానంలో నిలిచి రూ.2 వేల ప్రైజ్ మనీ తోబాటు మెరిట్ సర్టిఫికెట్ షీల్డు అందుకున్నాడని చెప్పారు. చైతన్య విద్యాసంస్థల అకడమిక్ ప్లాన్ ద్వారా సాధారణ విద్యార్థులు సైతం అసాధారణ విజయాలు సాధించ గలరని వారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.సుబ్బోజి, కో-ఆర్డినేటర్, కె.కుటుంబరావు వైస్ ప్రిన్సిపల్ కె.జీవానందం, డీన్ నాగనరేంద్ర, సి బ్యాచ్ ఇన్‌ఛార్జి వరప్రసాద్, క్యాంపస్ ఇన్‌ఛార్జి వెంకట్రాజు, విద్యార్థి తల్లిదండ్రులు ఎం.వెంకటేశ్వర్, లావణ్య పాల్గొన్నారు.

స్కీం బోరు మరమ్మతులను పరిశీలిస్తున్న ఎంపిపి

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-కలకడ

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు ఎంపిపి శ్రీదేవి రవికుమార్ తెలిపారు. మండలంలోని ఏనుగొండపాలెం పంచాయతీ దిగుపాలెంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సందర్శించి తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. గొల్లపల్లి, బుడ్డారెడ్డిగారిపల్లిలో నీటి సమస్య పరిష్కారం కోసం మూడు వేల లీటర్ల సింథటిక్ ట్యాంకును అమర్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి ఈశ్వర్ నాయుడు, సర్పంచ్ మంజుల, వైసిపి నాయకులు మోహన్ రాజా నాయుడు, ఎంపిడిఒ సిహెచ్ నారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ ఇరగన్న, ఎంఇఒ మునీంద్ర నాయక్, ఎపిఎం రమేష్, ఎపిఒ చెన్నకేశవులు, పంచాయతీ కార్యదర్శి జయచంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉరుసు ఉత్సవాలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-కలికిరి

హజరత్ ఖ్వాజా సయ్యద్ యూసూఫ్అలీ బాద్షా ఉరుసు మహోత్సవాలకు ప్రముఖులు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎపి సున్నీ మషాయిక్ బోర్డు వ్యవస్థాపక అధ్యక్షులు హజ్రత్ సయ్యద్ షా జకావుద్దీన్ హుస్సైనీ, ఎపిఎస్ఎంఎ ప్రధాన కార్యదర్శి ఆఘా మోహియుద్దీన్‌లు తెలిపారు. మండలంలోని మహల్ గ్రామంలో ఈనెల 11, 12వ తేదిలలో నిర్వహిస్తున్న హజరత్ ఖ్వాజా సయ్యద్ యూసుఫ్ అలీ బాద్షా 175వ ఉరుసు మహోత్సవంలో భాగంగా ఈనెల 11న సాయంత్రం గంధ మహోత్సవానికి నలుమూలల నుంచి ప్రముఖులను ఆహ్వానించారు. ప్రముఖులలో పెనుగొండ దర్గా పీఠాధిపతి తాజ్ బాబా, కడప పీఠాధిపతి హజరత్ ఖాజా సయ్యద్ షా ఆరీఫుల్లా హుసేని, ఉప ముఖ్యమంత్రి బి.అంజాద్‌బాషా, ఎంపీ మిథున్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ జకియాఖానం, ఎమ్మెల్యేలు చింతల రామ చంద్రారెడ్డి, హఫీజ్ ఖాన్, శ్రీకాంత్ రెడ్డి, నవాజ్ భాష, అదే విధంగా ముస్లిం మైనార్టీ కమిటీ చైర్మన్లు అదేవిధంగా ఎపిఎస్ఎంబి రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు జిల్లా కమిటీ సభ్యులు, జాతీయ స్థాయిలోని అన్ని రాష్ట్రాల కమిటీ సభ్యులు, హాజరవు తారని తెలిపారు. కలెక్టర్ గిరీష, ఎస్‌పి హర్షవర్ధన్ రాజు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, ప్రముఖులను ఆహ్వానించినట్లు సయ్యద్‌షా జకావుద్దీన్ హుస్సేనీ తెలిపారు.

ఎఎన్ఎంలకు మొబైల్ సిమ్ కార్డులను అందిస్తున్న డాక్టర్ జులేఖ బేగం

ప్రజల ఆరోగ్యమే ప్రథమ ధ్యేయం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ప్రజల ఆరోగ్యమే వైద్య ఆరోగ్యశాఖ ప్రథమ ధ్యేయమని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జులేఖ బేగం అన్నారు. మంగళవారం 'ఆశ డే' సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎం లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. గర్భిణులకు, బాలింతలకు, అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న ప్రజలకు అందించే వైద్య సేవలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్లో నమోదు చేయాలని తెలిపారు. ఎఎన్ఎంలకు మొబైల్ సిమ్ కార్డులను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుతున్నాయని, ప్రతి ఒక్కరూ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ఒలు, పిహెచ్‌సి సూపర్వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. **ములకలచెరువు :** పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జాహ్నవి ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణులకు, యుక్త వయసు బాలికలకు ఐరన్ ఫోలిక్ టాబ్లెట్స్ ఇవ్వడం, రక్తహీనత గురించి వివరించి నట్లు పేర్కొన్నారు. వ్యాధి నిరోధక టీకాలు గర్భిణులకు, చిన్న పిల్లలకు సకాలంలో వేయించాలని సూచించారు. బెస్ట్ స్టాఫ్ నర్సింగ్ అవార్డు అందుకున్న హసీనా బేగంకి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ రమణ, సిహెచ్ఒ షకీలాబేగం పాల్గొన్నారు.

ట్యాబ్‌ల వినియోగం గురించి తెలుసుకుంటున్న ఎంఇఒ

ట్యాబ్‌ల వినియోగంపై ఎంఇఒ పరిశీలన

ప్రజాశక్తి-ములకలచెరువు

మండలంలోని పెద్దపాళ్యం ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఇఒ వెంకట్రమణ మంగళవారం తనిఖీ చేశారు. ఎనిమిదవ తరగతిలోని విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్యాబుల వినియోగం పై విద్యార్థులు, ఉపాధ్యాయులను వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులలో సుహేల్ అన్ని సబ్జెక్టుల్లో 97 శాతం రావడంతో ఆ విద్యార్థిని అభినందించారు. సైన్స్ టీచర్ కవిత తన సైన్స్ సబ్జెక్టులో పిల్లలతో వారు ట్యాబ్ లలో చూసిన అంశాలు, పరీక్షలో వారి సమా ధానాలు, రాసిన ఆంశాలన్నింటిని ఒక పుస్తకంలో రాయించి వాటిని సరిద్దడంలో నిబద్ధత చూపడంపై ఎంఇఒ ప్రశంసించారు. ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఎఫ్ఎ-3 పరీక్షలకు విద్యార్థులను సన్నదం చేయాలని ఆయన సూచించారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జీ కోర్ట్ :: రైల్వేకోడూరు

O.S.No. 195/2022

ఆకుల సౌభాగ్యలక్ష్మి మరియు ముగ్గురు. ...వాదులు

Vs

ఆకుల పురుషోత్తం మరియు ముగ్గురు. ...ప్రతివాదులు

(ఆకుల శాంతమ్మ, భర్త లేట్ చంద్రశేఖర్, వయస్సు 51 సంవత్సరములు, హిందువు, గృహిణి, చెన్నరాజుపోడు గ్రామం మరియు పోస్టు, ఓబులవారిపల్లె మండలము, అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్). ...ప్రతివాది నెం.03

సమన్లు

పై పేర్కొనబడిన వాదులు, ప్రతివాది నెంబర్:03 అయినా మీ పైన పై తెలిపిన నెంబర్ గల సివిల్ దావాను మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జీ కోర్ట్, రైల్వేకోడూరు యందు దాఖలు చేసియున్నారు. మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జీ కోర్ట్, రైల్వేకోడూరు వారి యెదుట 27.02.2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై తమరి యొక్క అభ్యర్ధనను తెలుపుకొనగలరు. లేకున్నను పై నెంబర్ గల సివిల్ దావాను మీ పై పరోక్షమున రాజశ్రీ కోర్టు వారు తీర్మాణించెదరని తెలియజేయడమైనది.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

కె.సురేష్, బి.యస్.సి., ఎల్.ఎల్.బి.,
న్యాయవాది, రైల్వేకోడూరు.

మహారాజశ్రీ రాజంపేట జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No: 426/17
In O.S.No:79/2012

కొట్టం షేక్ కరిముల్లా వగైరాలు రెప్రజెంటేడ్ జనరల్ పవర్ అటార్నీ హోల్డర్ షేక్ మహబూబ్ బాషా సాకిన్ శెట్టిగుంట గ్రామం, రైల్వే కోడూరు మండలం, అన్నమయ్య జిల్లా. ...పిటీషనర్లు

వర్సెస్

R5.షేక్ దిల్షాద్ తండ్రి కొట్టం షేక్ అమీర్ భాషా భర్త నజీర్ బాషా సాకిన్ కుమ్మరపల్లి H/o, ఊటుకూరు,రాజంపేట మండలం, అన్నమయ్య జిల్లా.

...రెస్పాండెంట్లు

పిటీషనర్లు, రెస్పాండెంటు పైన డిక్రీ రద్దు పరచమని కోరి పిటిషన్ దాఖలు చేసియుంటున్నారు. సదరు విషయమై రెస్పాండెంట్‌కు ఆక్షేపణలున్న ఎడల 16-02-2023వ తేదీ పగలు 10:30 గంటలకు పై కనిన కోర్టులో హాజరై మనవి చేసుకోవలయును. లేనంతట పరోక్షమందు తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//

పి. వల్లభరావు
బి. మోహన్ బాబు
పిటీషనర్ల పరం అడ్వకేట్
రాజంపేట

మండల అభివృద్ధే లక్ష్యం : ఎంపిపి

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల అభివృద్ధే ధ్యేయంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపిపి ముద్దా బాబుల్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని స్థానిక ప్రజా పరిషత్ సభ భవనంలో మంగళవారం ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడప గడపకు చేరాలని అధికారులకు తెలిపారు. రైతుల కోసం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలని మండల వ్యవసాయ అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకి పౌష్టికాహారం అందించాలని సూచించారు. జగనన్న కాలనీలో నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని హౌసింగ్ అధికారులకు చెప్పారు. మండలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ అధికారులతో తెలిపారు. రైతులకు ట్రాన్స్ఫార్మర్లు అందించడంలో పుల్లంపేట విద్యుత్ అధికారులు ముందు వరుసలో ఉన్నారని అభినందించారు. అన్ని పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారమే రుచికరంగా భోజనం వడ్డించాలని మండల ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. మండలంలో రెవెన్యూ సమస్యలు ని సకాలంలో స్పందించి సమస్యలు పరిష్కరించాలని తాహశీల్దార్ నరసింహా కుమార్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి జయశంకర్ నాయుడు, ఎంపిడిఒ ప్రకాశం, తాహశీల్దార్ నరసింహ కుమార్, విద్యాధికారి రంగనాథయ్య, వ్యవసాయ శాఖ అధికారి కృష్ణ చైతన్య, పశుసంవర్ధక శాఖ అధికారి సుధీష్, మండల వైద్యాధికారి డాక్టర్ మనోజ్ డాక్టర్ సానే శేఖర్, ఎంపిఒ, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు విఆర్ఒలు, అగ్రికల్చర్ సిబ్బంది , పశుసంవర్ధక శాఖ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, వైద్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది, అటవీ శాఖ సిబ్బంది, హౌసింగ్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు, అన్ని పంచాయతీల సర్పంచులు,

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి ముద్దాబాబుల్ రెడ్డి

ఎంపిటిసిలు పాల్గొన్నారు. **పెద్దమండ్యం :** ప్రజాసమస్యలపై అధికారులు సకాలంలో స్పందించాలని ఎంపిపి పూర్ణచంద్రిక రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండలంలోని అధికారులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి మండలంలోగడప గడపకు కార్యక్రమంలో పర్యటించి నప్పుడు పక్కా గృహాలు మంజూరు చేసిన వారికిఇంటి పట్టాలు, సకాలం లో మంజూరు చేయమని ఆదేశించారని అన్నారు. కానీ కొన్ని గ్రామాల్లో అధికారులు నిర్లక్ష్యం వల్ల ఇంటి పట్టాలు చేయలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు మంజూరైనజాబితా వివరాలు స్థానిక ప్రజాప్రతినిధులు కు అధికారులు అందజేయాలని తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి పీరమ్మ, పిఆర్‌డి విజయమోహన్, డిటి.వెంకటేష్, కో-ఆప్షన్ ఖాదరవల్లి, హౌసింగ్ ఎఇ సందీప్, పి ఆర్ఇ సుబ్బయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ హరిప్రసాద్, ఇఒపిఆర్‌డి జనార్ధన్, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గడప గడపకూ..

సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే, జడ్‌పి చైర్మన్

ప్రజాశక్తి-నందలూరు

ప్రజల సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ అధ్యక్షతన, ఎంపిటిసి పునగాని వెంకట సుబ్బమ్మ ఆధ్వర్యంలో గొల్లపల్లె, నీలిపల్లెలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, జడ్పి చైర్మన్‌లు ఇంటింటా తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. తాగునీరు, రోడ్లు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అంజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి మేడా విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి ఉషా సుబ్బారెడ్డి, రాజంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అమీర్, మండల కో-ఆప్షన్ సభ్యులు కలీం, వైసిపి నాయకులు నడివీధి సుధాకర్, ముమ్మడి మదన్మోహన్ రెడ్డి, అరిగెల సౌమిత్రి చంద్రనాథ్, అరిగె మనీ, హిమగిరినాథ్ యాదవ్, గుణ యాదవ్, సుబ్రహ్మణ్యం. తాహశీల్దార్ ఉదయ శంకర్ రాజు, ఎంపిడిఒ సౌభాగ్యమ్మ, ఇఒపిఆర్‌డి ప్రసాద్, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి విలేకరికి పితృవియోగం

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

బి.చిన్న వెంకటరమణ (ఫైల్ ఫొటో)

నియోజక వర్గంలోని కురబలకోట మండలం దిగువ బోయపల్లి గ్రామానికి చెందిన ప్రజాశక్తి విలేకరి బి.శ్రీనివాసులు తండ్రి బి.చిన్న వెంకటరమణ (78) మంగళవారం ఉదయం మృతి చెందారు. ఆయన పార్థివ దేహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి డి. ప్రభాకర్‌రెడ్డి, ప్రజాశక్తి డివిజన్ ఇన్‌ఛార్జి ఎన్.చంద్రలు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కిడ్నీ బాధితురాలికి ఆర్థిక సాయం

ములకలచెరువు : మండలంలోని మద్దినాయనిపల్లి పంచాయతీ కొండ్లమాలపల్లి చెందిన చిరంగి రమణమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో కిడ్నీ వ్యాధితో(డయాలసిస్) బాధపడుతోంది. విషయం తెలుసుకున్న తహశీల్దార్ శ్రీనివాసులు మండలంలోని రేషన్ డీలర్లు పేద కుటుంబాన్ని ఆదుకోవాలని వారిని ప్రోత్సహించి రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర డీలర్లల సంఘ నాయకుడు బి.గోపాల్‌రెడ్డి మద్దినాయనిపల్లి సర్పంచ్ కృష్ణమూర్తి, రేషన్‌డీలర్లు ప్రభాకర్‌రెడ్డి, నరసింహులు, మండలంలోని డీలర్లు పాల్గొన్నారు.

రైల్వే సమస్యకు ఎమ్మెల్యే 'మేడా' మద్దతు

ప్రజాశక్తి-నందలూరు

బ్రిటిష్ కాలం నుండి ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొని, సుమారు గత 27 ఏళ్ల కిందట వైభవాన్ని కోల్పోయిన నందలూరు రైల్వే కేంద్రంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తాను కూడా మద్దతు తెలుపుతున్నానని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐకెపిఎస్ నాయకులు ఆర్ముగం విశ్వనాథ్ మాట్లాడుతూ నందలూరు రైల్వే కేంద్రంలోని బొగ్గు ఇంజన్ల లోకో షెడ్డును మూసివేసే సమయంలో అప్పటి ఉన్నతాధికారులు, స్థానికంగా ప్రత్యామ్నాయ పరిశ్రమ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. 9 సంవత్సరాలు గడిచినా అధికారులు తమ హామీని నిలబెట్టుకోకపోవడంతో ఇక్కడి సమస్య పరిష్కారం కోసం పోతురాజు మస్తానయ్యతో కలిసి మండలంలోని అన్ని పార్టీల నేతలు, మేధావులతో చర్చించి ఐకెపిఎస్ సంస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు సయ్యద్ జుల్ఫికర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్ తనిఖీ

గాలివీడు : మండలంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్‌ను తహశీల్దార్ దైవాదీనం తనిఖీ చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి రూమ్ నెంబర్ 3, పట్టభద్రుల ఎమ్మెల్సీ రూమ్ నెంబర్ 1 పోలింగ్ గదులను పరిశీలించారు. పట్టభద్రుల ఓట్లు 1100, పైన ఉన్నాయని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లు 69 ఓట్లు దాకా ఉన్నాయని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. కార్యక్రమంలో విఆర్ఒ, విఆర్ఎ, ఎలక్షన్ డేటా ఎంట్రీ ఆపరేటర్ నరేంద్ర పాల్గొన్నారు.

చిరుధాన్యాల ప్రాధాన్యతపై శిక్షణ

ప్రజాశక్తి-కలికిరి

స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల వారి ఆధ్వర్యంలో ఉద్యాన పాలిటెక్నిక్ విద్యార్థిని విద్యార్థులకు చిరుధాన్యాల ప్రాధాన్యత గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందని కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ జ్యోత్స్న తెలిపారు. ఈ సందర్భంగా చిరుధాన్యాల ఆవశ్యకత గురించి శిక్షణ అందించారు.

పాస్‌పోర్టు పోయినది

పుల్లంపేట మండలం ఆర్.వడ్డిపల్లి గ్రామంకు చెందిన వల్లెపు మల్లికార్జున S/O వల్లెపు రామచంద్రయ్య అను నాయొక్క E7567513 నంబర్ గల పాస్ పోర్ట్ 20/01/2023 తేదీన మా సొంత గ్రామం ఆర్.వడ్డీపల్లె నుంచి పుల్లంపేటకు బైకుపై ప్రయాణిస్తున్న సమయంలో దారి మధ్యలో నా పాస్‌పోర్ట్ పడిపోయినది. కావున ఎవరికైనా దొరికి నచొ కింది నెంబర్‌కి సమాచారం అందించగలరని మనవి.

ఫోన్ నెంబర్ : 8309557444

ఇదేంఖర్మ కార్యక్రమంలో రమేష్ కుమార్ రెడ్డి

ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడుదాం : టిడిపి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలనను సాగిస్తున్న వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడుదామని నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాలెం గొల్లపల్లి, ఎర్రగుడి పంచాయతీలలో ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయిందని ప్రజలకు వివరించారు. గడిచిన మూడేళ్లలో దోచుకో దాచుకో అనే నినాదంతో ముందుకు సాగుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా వైసిపి నేతలు భూకబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలపై దాడులు, వేధింపులు పెరిగిపోయాయన్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయి సామాన్యులు కొనలేక, తినలేక అల్లాడుతున్నారని అన్నారు. రాబోవు 2024 ఎన్నికల్లో టిడిపి అండగా నిలిచి చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిని చేసుకుంటే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కలాడి ప్రభకార్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి , మాజీ ఎంపిటిసి గంగయ్య, వెంకటాద్రి నాయుడు, నాగమల్లయ్య నాయుడు, అన్నయ్య, బోనాల ధన, కొండయ్య, అమృత నాయుడు, తమ్మిశెట్టి రాజు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని అనంతంపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌ను పుల్లంపేట మెయిన్ పాఠశాలకు, రెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న బాల నరసింహులు ఉపాధ్యాయున్ని ఓబులవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ చేశారు. ఆర్.రాచపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఖాదర్ హుస్సేన్ ఉపాధ్యాయుని టి.కమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ చేశారు. వీరి ముగ్గురు ఉపాధ్యాయులు పదోన్నతులపై వెళ్లారు. ఎంఇఒ మాట్లాడుతూ ముగ్గురు ఉపాధ్యాయులు పదోన్నంతలపై వెళ్లడం సంతోషంగా ఉందని అక్కడ కూడా విద్యార్థులకు మంచి బోధన అందజేసి ఉన్నత స్థానాలు ఎదిగే విధంగా విద్యార్థులకు బోధనా అంశాలు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతంపల్లి ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై ప్రణాళికలు సిద్ధం చేయండి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేయాలని రీజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ మున్సిపాలిటి బివిఎస్ మూర్తి సూచించారు. మంగళవారం ఆయన బి.కొత్తకోట మున్సిపాలిటీని సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఇన్ ఛార్జీ కమిషనర్ నరసింహ ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బివిఎస్ మూర్తి మాట్లాడుతూ త్వరలో బి.కొత్తకోటకు పూర్తిస్థాయి కమీషనర్‌ను నియమిస్తామని చెప్పారు. గతంలో జరిగిన రూ.73 లక్షల అవినీతిని రికవరీ చేస్తామని తెలిపారు. మున్సిపల్ స్థలాల ఆక్రమణలు తదితర పట్టణ సమస్యలపై దృష్టి సారించాలన్నారు. , రోడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. పట్టణ ప్రజలకు కుక్కల బెడద లేకుండా చూడాలన్నారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కొత్తకోట నగర పంచాయతీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రతను పాటించండి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ గురుకుల పాఠశాలను డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య తనిఖీ చేశారు. ఈ పాఠశాలలో 140 మంది విద్యార్థులకు పైగా విష జ్వరాలు బారిన పడడంతో ఈ తనిఖీ నిర్వహించి పాఠశాల సిబ్బందికి తగు సలహాలు సూచనలు అందజేశారు. ఈయనతో పాటు డిఎంహెచ్ఒ ఎపిడెమిక్ సెల్ సిబ్బంది సరళ , ఎంపిహెచ్ఇఒ బాల పెంచలయ్య నందలూరు వైద్యాధికారులు సృజన , చంద్ర శేఖర్ రెడ్డి, సిహెచ్ఒ వెంకట నారాయణ, వైద్య సిబ్బంది శోభన్ బాబు, లక్ష్మమయ్య , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రాతివారిపల్లిలో కాలువ పనులను పరిశీలిస్తున్న అధికారులు

పారిశుధ్యం మెరుగుకు చర్యలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల పరిధిలో జరుగుతున్న మురుగునీటి కాలువల నిర్మాణ పనులను ఆర్‌డబ్ల్యూఎస్ డిఇఇ సురేష్, ఎంపిడిఒ లీలామాధవి, రెడ్డివారిపల్లి సర్పంచ్ రెడ్డమ్మ నరేంద్రరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యాన్ని మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఎంపిపి గ్రాంట్ నిధులు, గ్రామపంచాయతీ నిధులను రూ.18.5 లక్షలతో మురుగునీటి కాలువల నిర్మాణ పనులను చేపట్టామన్నారు. రెడ్డివారి పల్లి పంచాయతీలోని ఎర్రాతివారి పల్లి దళితవాడలో జరుగుతున్న కాలువల నిర్మాణ పనులను సర్పంచ్ రెడ్డమ్మ నరేందర్‌రెడ్డితో కలిసి పరిశీలించామన్నారు. రూ.13.5 లక్షలు ఎంపిపి గ్రాంట్ నిధులతో నిమ్మనపల్లి పంచాయతీలోని పెద్దహరిజనవాడ, రెడ్డివారిపల్లి పంచాయతీలోని ఎర్రతివారిపల్లి, వెంగంవారి పల్లి పంచాయతీలోని కొత్త కొండసానివారి పల్లిలో, రూ.5 లక్షల గ్రామపంచాయతీ నిధులతో నిమ్మనపల్లి పంచాయతీలోని నాగంవారి పల్లి, పెద్దరాజులపల్లిలో మురుగునీటి కాలువల నిర్మాణ పనులను జరుగుతున్నాయని తెలిపారు. నాణ్యతలో రాజీ లేకుండా వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక ఆహ్వానితులు నరేంద్ర రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ హరినాధ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మారప్ప, హౌసింగ్ ఎఇ అమర్నాథ్ పాల్గొన్నారు.

డ్రగ్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ లోకేష్ రెడ్డి

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ప్రజాశక్తి-కలికిరి

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఎస్ఐ లోకేష్ రెడ్డి తెలిపారు. మంగళవారం డ్రగ్స్ వల్ల కలిగే అనర్ధాల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. తాము తిరిగే పరిసర ప్రాంతాల్లో, విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాలను వినియోగించే వారి గురించి తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 14500 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. డ్రగ్స్ వినియోగించే వారికి ఆరు నెలల నుంచి సంవత్సరం పాటు జైలు శిక్ష ఉంటుందని, అదేవిధంగా డ్రగ్స్ కలిగి ఉన్న, విక్రయించిన, డ్రగ్స్ సంబంధిత నేరాలను ప్రోత్సహించినా 10 నుంచి 20 సంవత్సరాలు జైలుశిక్ష అనుభవించాల్సి వస్తోందని తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు రఫీ, మనోహర్, రాజేంద్రప్రసాద్ పోలీస్ సిబ్బంది చిరంజీవి, వెంకట సిద్ధులు పాల్గొన్నారు.

సదరన్ క్యాంప్‌లో 15 మందికి వైద్య పరీక్షలు

తంబళ్లపల్లి : వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఆస్పత్రిలో మంగళవారం సదరన్ క్యాంప్ జరిగింది. డాక్టర్ భరత్ 15 మందికి వికలత్వ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. వారికి వికలత్వ నిర్ధారణ సర్టిఫికెట్లు మంజూరుకు ప్రతి పాదనలు పంపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎల్‌టి బాలాజీ పాల్గొన్నారు.

అవినీతిని సహించేది లేదు

రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్‌రెడ్డి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

సంక్షేమ హాస్టళ్లు, అంగన్వాడీ కేంద్రాలకు రేషన్ పంపిణీలో, మధ్యాహ్నం భోజన పథకంలో అవినీతికి పాల్పడితే సహించేది లేదని కఠిన చర్యలు తప్పవని ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఎస్‌సి బాలుర-1, ఎస్‌సి బాలుర-2, అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, చింతకుంటపల్లి అంగన్వాడీ కేంద్రం, గ్రామంలోని గొల్లపల్లె చౌకదుకాణాన్ని ఆయన తనిఖీ చేశారు. గొల్లపల్లి చౌక దుకాణంలో తనిఖీ చేసి రికార్డులు పరిశీలించగా 14 క్వింటాళ్లు తేడా రావడంతో డీలర్ టెక్నికల్ సమస్యతో తేడాలు ఉన్నాయని తెలిపారు. వాటిపై నివేదికలు పంపమని ఎన్ఫోర్స్మెంట్ టిడిని ఆదేశించారు. అంగన్వాడీ పిల్లలకు ప్రభుత్వం మెరుగైన పోషణతో కలిగిన ఆహారాన్ని అందిస్తుందని, పిల్లలకు సక్రమంగా నాణ్యతతో కలిగిన వంటలు చేసి పెట్టాలని ఆయన సూచించారు. మధ్యాహ్న భోజనం పథకంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడినా, కాలం చెల్లిన వస్తువులతో పిల్లలకు వడ్డించిన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో డిఎస్ఒ రఘురాం, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి హుస్సేన్, జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ రామయ్య, లీగల్ మెట్రాలజీ సిఐ నాగరాజు, సిడిపిఒ పద్మావతి, ఎంఇఒ చక్రి నాయక్ , వసతి సంక్షేమ అధికారులు శ్రీనివాసులు, రమేష్, ఆర్ఐ సమ్మద్ పాల్గొన్నారు.

మురుగు నీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-కలికిరి

స్థానిక పట్టణంలోని ఇంద్రమ్మ కాలనీ సిబ్లాక్‌లో మురికి నీరు నిలిచిపోయి ఇళ్లకు మధ్యలో ఇబ్బందికరంగా ఉందని స్థానిక సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్ కుమార్ రెడ్డి, తాహశీల్దార్ భాగ్యలతకు కాలనీ వినతి పత్రాన్ని అందజేశారు. వెంటనే స్పందించిన సర్పంచ్ తహసిల్దార్‌తో మాట్లాడి అక్కడ అడ్డుపడుతున్న రైతుల సమస్య పరిష్కరించారు. మురికినీటిని సమస్య లేకుండా దిగువకుంటకు పోయేటట్లుగా ఏర్పాటు చేసినట్లు ఇందిరమ్మ కాలనీ పంచాయతీ వార్డు మెంబర్లు ఖాదర్‌బాషా, విశ్వనాథ్‌లు తెలిపారు. సమస్య పరిష్కారం కావడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

క్రైం కార్నర్

కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

అక్రమంగా కర్ణాటక మద్యం తరలుస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్.ఐ.రామ్మోహన్ కథనం మేరకు వివరాలు. కర్ణాటక మద్యం రవాణా, విక్రయాలపై అందిన ముందస్తు సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామన్నారు.ఈ నేపథ్యంలో మండలంలోని తుమ్మనంగుట్ట పంచాయతీ మల్లూరవారిపల్లి వద్ద వెంకటరమణ అనే వ్యక్తి కర్ణాటక మద్యం ప్యాకెట్లను కలిగి ఉండగా అదుపులోకి తీసుకున్నామన్నారు.అతని వద్ద నుండి రూ.7500 విలువ చేసే 205 టెట్రా మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.అనంతరం నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో హెడ్ కానిస్టేబుల్ రవీంద్రనాయక్,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్లు ఎస్.ఐ వెల్లడించారు.

పేకాట శిబిరాలపై దాడులు

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండలంలోని వెలిగల్లు గ్రామపంచాయతీ, కాయలపల్లి సమీపంలో పేకాట శిబిరాలపై దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. ఈ దాడుల్లో 8 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారి నుంచి రూ.8,200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. పట్టుబడిన నిందితుల్లో పి.రామాంజులు, టి.రామకృష్ణ, ఇ.జనార్ధన్, ఎం.రమణ, పి.వెంకటరమణ, వినోద్ కుమార్, ప్రభాకర్, రవీంద్ర నాయుడులు ఉన్నారని తెలిపారు.